మనో...

ఎక్కడున్నావు?

ఎలా వున్నావు???

కన్నీటి తెరల చాటున నీ బొమ్మ కదలాడుతుంటె మస్తిష్కపు పొరల్లో ఇంకా బ్లాస్టింగులు...

మనో...

నా పెదాలపైన సీతాకోకచిలుక లెగిరి ఏళ్ళయింది. నువ్వు పోయాక ఎప్పుడైనా నవ్వితే కను కొలకుల్లోంచి 'శకలాలు' రాలి పడి ఆ శలభాల్ని నిర్దాక్షిణ్యంగా నలి పేస్తాయి.

శాపగ్రస్తుడనై గదిలో వుంటె... మనసు మరో గ్రహమై నీ చుట్టే పరిభ్రమిస్తుంటుంది. కనురెప్పలు చీకటిని కప్పుకోక నిద్రకు దూరమై నీ కోసం నిరీక్షిస్తున్న ప్రతిసారీ నా గుండెల్లో మోగుతుంది... మస్తిష్కపు లోతుల్లోంచి నీ జ్ఞాపకాల ధార జాలు వారుతోంది.

మనో... ఆ ధారలో నీ 'మృత్పిం డం' కొట్టుకుపోతే ఎంత సేపోను స్తావో? మనో... ఆకలి కూడా ఆత్మాహుతి చేసుకుంది. కడుపులో ఇథియోపియా స్మశాన దారులు... ఈ గదిలో నీ అడుగుపడితే అదొక్కసారిగా వసంతమైపోదా?

గుండె గదులకు తడిరాదా?

రెప్పల చిప్పలు మంచు ముత్యాల్ని రాల్చవా?

గదిలోని నిశ్శబ్దం రెక్కలుసాచి టప టపా కొట్టుకొని దిక్కుల్లోకి ఎగిరిపోదా?

ఒంటరితనం ఒంగుని నీకు నమస్క రించదా?

అయినా మనో... నువ్వొస్తావనే నమ్మకం బూడిదైంది. మెదడు నిండా నీ తలపుల డిటోనేటర్లు... ఎప్పుడెప్పుడో ప్రేలి మెదడు పొరల్ని చీల్చి మనసుని కుదిపిన ప్రతిసారీ ఏడ్చాను. కన్నీటి మరకల్లోంచి నీ నవ్వు నిప్పించేదాకా...

మనో... నీ పెదాల మీద నా నాలుకతో 'ప్రేమ' అనే అక్షరాలు రాసినప్పుడు నీ అమృత వర్షిణిలో తడిసానో... నీ నిడదుగుల కిందబడి... బతుకు ఆఖరి నక్షత్రమై చితికిపోయాక చీకటి... చీకట్లో గిరికీలు కొట్టే శూన్యం!!

నా చదువే నువ్వై...

మనో... 'ఏజి' చదువు తర్వాత 'కాటు కతెగులు' మీద రీసెర్చి చేద్దామని చెబితే నువ్వెంతసేపు నవ్వావు?

"కాటుక తెగులు, కుంకుమ తెగులు, బొట్టుబిళ్ల తెగులు, పట్టెగొలుసు తెగులు... వాట్ ఎ ట్రాష్"అనేదానివి.

"పోనీ నిన్ను రీసెర్చి చెయ్యనా?" అని చిలిపిగా నవ్వితే నువ్వు సీరియస్‌గానే చెప్పావు కోమల కంఠం నిండా కోయిల తీపి దనానికి తోడు గంభీరమైన భావుకత్వాన్ని నింపి...

ఆకలి కోసం సమ్మెచేసి
సొమ్మసిల్లిన చరిత్ర నిర్మాతల
పాలిపోయిన ఆకలి పేగుల
అంతర్నిర్మాణం... అద్దుకోతల్ని
మైక్రోస్కోపుల కింద తరచి చూసి
కనిపెట్టు... తరతరాల దోపిడీని!!

నీ మాటలకు భయమేసి బిక్కమొగ మేస్తే... నీ నిండారు కొంగుని నా తలపై నించి కప్పి...'నాన్నా... నా గుండె గదుల్లో రిసెర్చి చెయ్యను'అనేదానివి. అమృత భాండాల మధ్య తల దాచుకున్న నేను... గ్రీష్మపు మంటల్లో ఆకురాలిన వసంతమై నీ కోసమింకా నిరీక్షిస్తున్నా మనో...

దేశమంతా 'సైన్సు' వైపు పరుగెత్తు తోంటే నువ్వెప్పుడూ 'ఆకలి పేగుల' గూర్చి మాట్లాడతావేం మనో అంటె ఎంత చక్కటి జవాబిచ్చావ్?

అణుబాంబుల ధూళిలో... అక్రమాల వూబిలో అంపశయ్య మీద పడున్న మాన వుడ్ని విజ్ఞానపు విద్రోహులు ఆపరేషన్ల పేర మనిషికి ప్రాణం పోస్తేనేం...?? మానవత్వాన్ని చంపినాక...!?

మనో... అంపశయ్య మీద నే నున్నాను ఇప్పుడు. యముడి కోసం ఎదురుచూసిన భీష్ముడిలా... నీ కోసం చూస్తూవుంటే వ్యర్థంపోయే కాలంలో క్షణాలు దొర్లిపోతు న్నాయి. అర్థంకాని మలుపుల్లో రోజులు పొర్లిపోతున్నాయి. ఎండమావి కలల్లా నెలలు నిండిపోయి గతం నేసే పువాదిలో సంవత్స రాలు పండిపోతున్నాయి.

మంచుశిలలా కాలం కరిగినా... తరిగినా... నువ్వు రావేమి మనో...

ముళ్ళ కంచెలు దూకి, కుళ్లు గుంటలు దాటి పల్లేరుదారుల్లో పరుగులు తీసే నా జీవితానికి... ఎదురొస్తున్న '89'కి ఏం చెప్పను మనో...

ప్రతి కొత్త సంవత్సరం రోజున నా గుండెను చిదిమి నీ పెదాలపై అంటించే వాడ్ని!! మనో... నిన్న ఏం జరిగిందో తెల్సా?

నాన్నకు రిటైర్‌మెంట్ సభ జరిగింది. సన్మానానికి చాలామంది ప్రముఖులు, శిష్యులు వచ్చారు. నవ్వు పులుముకున్న నాన్న పెదాలు తెల్సుకొని, విషాదం అలు ముకున్న గుండె ఎవరికి తెల్సు? మనో... చరిత్రలో కోటలు బీటలు వారాయని ఆయన చెప్పటం తెల్సుకాని, గుండె కోటలో రిటైర్ తూటా ఎన్ని బీటలు వార్చిందో ఎవరికి తెల్సు.

ఆయన భాషా ప్రావీణ్యాన్ని పొగిడారు.. ఆయనలోని ఘోషను ఎవరు విన్నారు? నాన్న మెడలో వేసిన దండలపై గుండె ల్లోంచి ఎగిసిపడ్డ కన్నీటి బొట్లు ఆనంద భాష్పాలని చెప్పుకున్నారు. కాని మనో... పెళ్ళికెదిగిన పెద్దక్కయ్య గుర్తొచ్చి అవి రాలిపడ్డాయని నాకు తెల్సు.

కరతాళ ధ్వనుల మధ్య కప్పుతున్న శాలువ... రిటైర్ కత్తితో గొంతుకోసే ముందు కప్పబడే తడిగుడ్డకు నాన్న చిగురు టాకులా వణికిపోతే వృద్ధాప్యం అను కున్నారు-కాని పిల్లల పెంపకాలైనా పంప కాలకేమీ మిగల్లేదనే బాధతో ఓ మూలన నోట్లో కొంగు కుక్కుకొని గుడ్లనీరు కక్కు కుంటున్న అమ్మని చూసి ఆయన గిల గిల్లాడారు.

మనో... గదికొచ్చి చాలాసార్లు ఏడ్చాను.

హిమనగ సానువుల మౌన ప్రవచనాల్ని మననమున అద్దుకున్నాక పెదాల మీది చిర్నవ్వు తోకచుక్కలా రాలిపోయింది.

స్తబ్దమైన నిశ్శబ్దపు నిశీథిలో నిక్షిప్తమైన నీ జ్ఞాపకం... నిజంగా మెదడు అరల్లో గ్రెనేడ్ల విస్ఫోటనం!

నా చదువే నువ్వనుకున్నాను మనో... కాని ఏమైంది? పేరు కింద చెట్టాపట్టా లేసుకున్నట్టు పట్టాలెన్నున్నా విలువకట్టని ప్రభుత్వంపై విసిరికొట్టే... మట్టే కరిచింది మనో...

ఈ చదువులు అన్నం పెట్టవు అనేదానివి. ఎంత నిజం?

మనో... నువ్వొస్తావనే ఒక్క ఉత్తరం ముక్కవస్తే చాలు. ఎండిన ఎముకల పాడె పైన ఆత్మాహుతి చేసుకున్న ఆకలి ముఖాల్ని కన్నీళ్లతో కడిగి... నువ్వొచ్చే దారిలో ముత్యాలు పొదుగుతాను.

సముద్రపు ఇసుకల్లో...


ఇసుక తెన్నెల్లో... ఆడి ఆడి అలసి పోయి తడిసినప్పుడు నన్ను కెరటం లాక్కుపోతే నువ్వేసిన కేకకి భయపడి అదే వేగంతో వెనక్కి పంపింది కదూ.

అప్పుడు నీ కళ్లలో ఎన్ని సుడి గుండాలు!!

నేను నవ్వితే... నువ్వు ఏడ్చావ్ నాన్నా... అలాంటి సాహసాలు చెయ్యొద్దని. నా ఎదురుగా కూచున్న నీ నేత్రాల్లోంచి నా పాదాలపై రాలిపడ్డ అగ్నికణాలు కాలి మచ్చలై మిగిలాయి.

ఆ మచ్చల్ని తడిమినప్పుడల్లా సముద్రపు హోరు వినిపిస్తుందింకా!

నత్తలకు పరుగుపందేలు పెట్టే... ఇసుక గూళ్ళని కట్టేవాళ్లం. దోసిళ్లకొద్దీ ఇసుక నా నెత్తిన పోసి తలంబ్రాలంటూ పరిగెత్తే




# 'మనోవాల్మీకం'

## రహస్యం

"చింపిరి జుట్టు...చీకిరి కళ్ళు...దప్పిడి ముక్కు...బాన పొట్ట...పర్వత వర్ధరావుగారి దగ్గర నుంచి పది రూపాయిలకన్నా విరాళం రాందే...ఎంత తన్నుకున్నా...మరి నీకు వెయ్యి రూపాయిలు చందా. ఎలా ఇచ్చాడు?"

"హలో సార్! హేండ్‌సమ్!" అన్నా. "నిజంగా నేనంత బాగున్నానా?" అన్నాడు. ఇప్పటి సినీ హీరోలు మీ ముందు బలాదూర్ అన్నా. అంతే"






దానివి.

చీర కుచ్చిళ్ళ చెదిరి మోకాలు చిప్పల మీద మెరిసే చెమట బిందువుల్ని చూస్తున్నప్పుడు... తమకంతో భానుడి లేలేత కిరణాలు గడ్డిపరకల్ని ముద్దెట్టుకుంటె సిగ్గుతో చిందిన మంచుబిందువుల్లా తోచేవి.

మనో... నువ్వు పోయాక నా ఆస్తి ఏమిటో తెల్సా? చర్మం కింద ఎండు తోన్న అస్థికలు. పొట్టలోపల 'సాగిలి' పోతున్న పేగులు... మాసిన గుడ్డలు... నీ ఉత్తరాలు... ఉద్యోగం కోసం వేసారి ఉబికిన కన్నీళ్ళ సిల్పి సీల్చి... తడిసి ముద్ద యిన బ్లాటింగ్ పేపర్ డిగ్రీ కాయితం!

ఇవి నీ సొంతం చేసి అనంతంలోకి పోవాలనుంది మనో...

ఒక్కసారి వచ్చిపోవూ...

నా గుండెల్లోకి కాకపోయినా... ఈ గదిలోకి.

సాలెగూళ్ళు... చెదపురుగులు... సిగరెట్ పీకలు... గండి పడిన గుండె రక్తపు ఓరుల్లో సింధూరపు కలం ముంచి గీసిన నీ బొమ్మలు గదినిండా అన్నీ స్వాగతం పలుకుతాయి. పగిలిన కనుగుడ్లను పలిగిన ఏకాంతంతో గుమ్మానికి అతికిస్తే పోస్ట్ మాన్ నవ్వుకునేవాడు.

తడారిన ఎడారి కళ్ళలో నాదేదో వెతికేవాడు. మనో... నీ ప్రతిబింబం కన్పించేదేమో?

దారిద్ర్య రేఖకు అడ్డంగా పడ్డ కుటుంబానికి అధిపతిని! నువ్వే వుంటే ఈ ప్రపంచాన్ని వసంతంగా మార్చుకపోదునా?

మనో... స్త్రీపురుషుల మధ్య ప్రేమ బంధమే కాని, అధికార బంధం వుండకూడదనే నలం మాటల్ని చెపితే నువ్వెంత వాదించేదానివి. నీ భావుకత్వానికి వాస్తవం గిలగిల్లాడేది!

"ముడుపు ముట్టగానే తాళితొత్తులను
తగిలేసి, భర్తన్నవాడు దొరకడు-కిరోసిన్ తో కాల్చేస్తుంటె
కడుపులోని తోలుతిత్తులను తొలుచుకొచ్చి
కాళ్ళమధ్య జారిపడ్డ కొడుకన్నవాడు-
కన్నతల్లినే కాలెత్తి తన్నితే- అధికారం
మగవాడి అనువంశిక తీర్పు!!" అన్నావు.

అంతటి తెగింపు కలదానివైనా మనో... నను ముడుల్లో చిక్కి పైట చిరిగినా మౌనాన్ని కప్పుకున్నావు.

ఆ మౌనమే నా గుండెని తొలిచేది. ఏది? నీ గ్రీటింగ్ కార్డయినా రాదే? వస్తే కన్నీటి చుక్కల్తో అభిషేకిస్తాను దాన్ని!!

పరీక్షలప్పుడు లెక్చరర్లని ఎంతగా ఏడ్పించేదానివి.

కోటని పేపర్ లో ఫ్లయింగ్ స్క్వాడ్ కి నువ్వు పట్టుబడినప్పుడు... "నకల్లు సమాధి చేస్తిరా? ఇది స్క్వాడ్స్ చేసే పని యేనా? మీలో నకల్లు కొట్టనివారు ఎవరో చెప్పండి. ఏ గైడు చింపనివాడు ఎవరో చెప్పండి" అని సేరడ్ పాడితే ప్రిన్సిపాల్ తో సహా స్క్వాడ్స్ నవ్వారు. మొత్తానికి పరీక్ష రాసావు.

బయటికొచ్చాక 'వీళ్ళంతా హిపోక్రాట్స్.... మనమే మంచులాంటి HOMOSAPIESమ' అనే దానివి.

నువ్వు నా కోసం ఏది చేసినా ఊహ తెలిని వయసులో 'త్యాగం' పేరు తెలీదు కాని. మనో... నువ్వు పోయాక... అవన్నీ రంగుల వలయాలై నా చుట్టూ పరిభ్రమిస్తుంటే నీ సైకోప్లాజంని ఎంత దారుణంగా కాల్చేస్తున్నానో కమిలిపోయిన నా మనసు చూస్తే తెలుస్తుంది.

నువ్వు చెప్పే వ్యక్తులు నీడలై నా చుట్టూ తిరుగుతారు. అనుభూతి లేని అనుభవాల మనుషులు.

'డిసెంట్రీతో లాట్రిన్లో కాపురం పెట్టేవాడు...

అకౌంటులో వడ్డీలకు చక్రాల్ని వేసేవాడు...

సరువుల మీద సార్లి పోరగాల్లను కంటమే సెల్లనుకునేవాళ్ళు...

సందుల్లో సైగచేసి కాళ్లకు సమువు రానుకునే పతివ్రతలూ...

కరెంటు బిల్లులు, ఇంటి రెంటులు, లాకర్ తాళాలు, టీవీ సెట్లు, కాన్వెంటు పిల్లలు, గ్యాస్ సిలిండర్లు కల్పి జీవిత మనుకునే వీళ్ల సంఘజీవులు కాదు... ఘరానా దొంగజీవులు' అనేదానివి.

ఈ దుర్భర మనుషులకు దూరంగా పోదామని... ఒంటరిగా పోయాన్. వీళ్లే... నీ గురించి అడుగుతూ నా చుట్టూ ఎగతాళితో అరుస్తారు... నాలుకతో సొడు స్తారు... బొడ్డులో వేలుపెట్టి జోకు లేస్తారు. నా చిర్నవ్వులు చితికిపోయాయని నీ ......కొడుక్కి తెలీదు మనో...

అదొక పైశాచిక ఆనందం వాళ్లకి.

నిన్ను మర్చిపోవాలని మొదటిసారిగా 'తాగాను' మనో. నానతుంపరలో తడుస్తూ నిన్ను తలుస్తూ నడుస్తుంటె మత్తు మెదడు పొరల్లోకి పొగమంచులా పాకితే రోడ్డుమీదే పడిపోయాను.

ఎంతసేపున్నానో...

కడుపులో పేగులు అల్లకల్లోలమైనంత బాధ ఒక్కసారి కలిగి... తెలివొచ్చింది.

"ఎవ్రడా నువ్వు? ముఖ్యమంత్రిలా దర్జాగా పడుకున్నావ్" బీటు కానిస్టేబుల్ గాడి బూటుదెబ్బ తర్వాత మరో లాఠీ దెబ్బ. ఆ దెబ్బకు 'మనో' అని అరిస్తే వాడి ఖాకీ కళ్లలోంచి ఖాకీ రకపు జాలి కురిసిందేమో...

"అమ్మా అని కూడా అన్లేదేమిటి భాయ్. మనో ఎవ్వలు? సదూకున్నోడిలా ఉన్నావ్. ఇంటికెల్ళి పడుకో" అని లాఠీ వూపుకుంటూ దేశభక్తి గీతం పాడుతూ పోయాడు వాడు.

"రఘుపతి రాఘవ రాజారాం..."

ఆ పాట వింటె నువ్వు గుర్తొచ్చి అంత బాధలోనూ నవ్వొచ్చింది.

జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్. కాలేజిలో 'సంస్మరణ సభ'కు ముఖ్యఅతిథిగా మంత్రి రాజారాం కారు దిగుతున్నపుడు నువ్వు అరవలేదా?

రఘుపతి రాఘవ రాజారాం... కొంపలు ముంచుట మేరే కాం

వాడి మొహం కందగడ్డలా మారితే ఎంతగా నవ్వుకున్నాం? ఆ నవ్వులన్నీ వలిగిపోయాక మనో... క్లాస్ మేట్ శైలజ కట్నం చావుల లిస్టులో చేరిన్నాడు సంస్మరణ సభ జరిపింతర్వాత కాలేజి గ్రౌండ్ లో "రోజు రోజుకీ మీ స్త్రీత్వం ఏమైపోతుంది" అని నేను జాలిగా అడిగితే చింతచిగురు నములుతూ బాధగా చెప్పావ్ గుర్తుందా?

పురుషాహంకార పశుత్వాన్ని మింగి
అంధకార బలితత్వానికి లొంగి
వరకట్నపు వ్యధలో కుంగి
బాధల గాధల పాటల పల్లవిలో
సైసెన్ను బిళ్ళలు గ్రుచ్చి...
మంగళసూత్రం పేర నను రాస్తే
అది ఇంటి దూలాన 'గళ'సూత్రమై
వేలాడుతోంది మా స్త్రీత్వం! అన్నావ్!

మనిద్దరి మధ్య హద్దుల గీతలు పడ్డాక చివరిసారిగా నిన్ను కల్సినపుడు... నర నరాల్లో రక్తం ఉరకలు వేసి ఉరికురికి వస్తే నువ్వేమి మాట్లాడలేదు. ముక్కుపుటాలదిరించలేదు. కనురెప్పలు టపటపా కదిలించలేదు. నవ్వలేదు... ఏడ్వలేదు.

మౌనం... మౌనం... మౌనం...

నెమ్మదిగా చేతులు సాచి నీ దోసిలి నా ముందుంచావు.

నీ కళ్లల్లో కన్నీటి కెరటాలు వెనక్కిపోతూ... నన్ను వెనక్కి పొమ్మన్నట్టూ...

నీ దోసిలిలో తళుక్కుమన్న వస్తువు...

ఆ వస్తువుని చూసి నెమ్మదిగా అడుగు లేస్తూ... వేస్తూ పారిపోయి గదికొచ్చాను. మనో... మన బంధానికీ... అనుబంధానికీ కోటగోడై నిల్చిన నీ దోసిలిలోని వస్తువులోంచి...

నాస్తి భర్తృ సమో నాథో భర్తృ సమం సుఖమ్.

నిస్పృహ్య ధనసర్వస్వం భర్తావై శరణం స్త్రియాః అన్న శ్లోక తరంగాలు నన్ను తరిమితే గదికొచ్చి నిశ్శబ్దంగా ఏడ్చాను.

ఆ వస్తువు... తాళిబొట్టు!

ఆ బంగారు తాళిబొట్టు మనసులో కదలాడి ముల్లులా గుచ్చి కలుక్కుమంటోంది.

మనో... కాలం కడుపులో చీకిపోయిన మేకులతో 'మరణశిక్ష' ఖాయమైంది.

నాకు!! ఒక్క కన్నీటి బొట్టు రాల్చు మనో... సెలవ్.

రచయిత చిరునామా
కె.వి.నరేందర్
చిల్వాకోడూరు
కరీంనగర్ జిల్లా
పిన్ - 505 532

## ఫిలిప్స్ కాసెట్




శని, ఆదివారాలు తమ ఇంట్లో బేవర్సుగా టీవీ చూడడానికి వచ్చేవాళ్ళతో ఇల్లు మినీ సినిమా హాలు అవడం చూసి చిర్రెత్తుకొచ్చింది సీతా మహాలక్ష్మికి.

"మావారు తెచ్చుకున్న బ్లూ ఫిలిప్స్ కాసెట్ పెడతాను ఏమనుకున్నారో?" అంది.

హెచ్చరికగా......వచ్చిన ఆడవాళ్ళందరితో.

మర్నాడు సాయంత్రం ఇంకా ఎక్కువ మంది అమ్మలక్కలు హాజరయ్యారు "అమ్మమ్మ! మా మగవాళ్ళకి మాత్రం తెలియనివ్వకు" అంటూ.

మతిపోయింది సీతా మహాలక్ష్మికి.